ప్రచురణార్హమైన

# భారతదేశ సర్వోన్నతన్యాయస్థానము

## సివిల్ అప్పీలు అధికార పరిధి

## సివిల్ అప్పీలునెం.6662/2022

కోటక్ మహేంద్ర బ్యాంక్ లిమిటెడ్. ....అప్పీలుదారు

వర్సెస్

గిర్నార్ కర్రగేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు. .....ప్రతివాదులు

## తీర్పు

ఎం.ఆర్.షా, న్యాయమూర్తి.

1. ఏక సభ్య న్యాయమూర్తి జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వును కొట్టివేస్తూ రద్దు చేసిన , ప్రస్తుత మొదటి ప్రతివాది దాఖలు చేసిన సదరు రిట్ అప్పీలు నం.248/2017 ను సేకరిస్తూ , 2006 మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్ మెంట్ చట్టము 2006 (ఇక ముందు ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టంగా పిలువబడును) , సెక్యూరిటైజెషన్ మరియు రికన్ స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సట్స్ మరియు ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 (ఇక ముందు సర్ఫేసి చట్ట ంగా విలువబడును) పై ఆధిపత్యం చెలాయిస్తుందని , గమనించి 11-08-2017న, ఇండోర్ లోని మధ్యప్రదేశ్ ద్విసభ్య ధర్మాసనం జారీ చేసిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వుచే బాధపడి అసంతృప్తితో , రక్షిత రుణదాత – కోటక్ మహీంద్రా బ్యాంకు లిమిటెడ్ ప్రస్తుత అప్పీలును దాఖలు చేసెను.

ప్రస్తుత అప్పీలుకు దారి తీసిన వాస్తవాలు క్లుప్తంగా ఈ క్రింది విధంగా ఉన్నాయిః

1.1. ఒక మిషన్విచాకేర్ (ఇకపై 'రుణగ్రహీత'గా సూచించబడుతుంది) అప్పీలుదారు బ్యాంకు – సురక్షిత రుణ దాత ద్వారా వివిధ రుణ సౌకర్యాలను కలుగ చేసింది . వివిధ రుణ

సౌకర్యాలను భద్రపరచడానికి , ధార్ లోని సెజ్ ప్రాంతంలో ఉన్న ప్లాట్ నెంబర్లు .16 మరియు 14లను, కొన్ని స్థిర చరాస్తులతో పాటు తాకట్టు పెట్టబడ్డాయి.

2.2. లోన్/రుణ చెల్లింపులో విఫలం కారణంగా, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఉద్దేశించిన సురక్షిత ఆస్తులకు సంబంధించి బ్యాంకు వసూలు చేయుటకు చర్యలను ప్రారంభించింది . బ్యాంక్ – సురక్షిత రుణదాత సర్ఫేసి చట్టం సెక్షన్ 14న కింద 17.06.2014 పై జిల్లా మేజిస్ట్రేట్ ముందు సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి దరఖాస్తును దాఖలు చేశారు . 24.09.2014 నాటి ఉత్తర్వు ద్వారా , జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లాధార్ ఎస్డిఎంను తాకట్టు పెట్టిన ఖాళీ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ఆదేశించడం ద్వారా ఈ దరఖాస్తును అనుమతించారు అయితే , ఎటువంటి చర్య తీసుకోలేదు, అందువల్ల, సురక్షితమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న ఉత్తర్వులను పాటించకపోవుటాన్ని ఫిర్యాదు చేస్తూ బ్యాంక్ జిల్లా మేజిస్ట్రేట్ , ఎస్డిఎంలకు దరఖాస్తులు సమర్పించింది. చివరగా , జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాలను పాటించాలని , పోలీసు సహాయం తీసుకొని స్వాధీనం చేసుకోవాలని ఎస్డిఎంను 07.11.2015 నాటి సమాచారం ద్వారా నాయబ్ తహసిల్దారుకు ఆదేశాలు జారీ చేసింది. ఆ తరువాత 21.03.2016 నాటి ఉత్తర్వు ద్వారా, తకట్టుపెట్టిన ఆస్తుల నుండి కొన్ని మొత్తాలను వసూలు చేయడానికి కొన్ని న్యాయ చర్యలు పెండింగ్లో ఉన్నాయని మరియు ప్రతివాది నంబర్–1 (హైకోర్టు ముందు అసలు ప్రతివాది నంబర్ 4) కు అనుకూలంగా జారీ చేసిన రికవరీ ధృవ పత్రం ఇప్పటికే పైన పేర్కొన్న రెండు తకట్టుపెట్టిన ఆస్తుల నుండి కొన్ని మొత్తాలను రికవరీ చేయడానికి పెండింగ్లో ఉందని పేర్కొంటూ స్వాధీనం చేసుకోవడానికి మరియు 24.09.2014 నాటి ఉత్తర్వును పాటించడానికి నాయబ్ తహసిల్దార్ నిరాకరించారు . ఈ దశలో , రికవరీ ధృవ పత్రాలు ప్రతివాది నెం .1కు అనుకూలంగా జారీ చేయబడ్డాయని గమనించాలి . ఫెసిలిటేషన్ కౌన్సిల్ 11.09.2014 పై ఆమోదించిన అవార్డుకు అనుగుణంగా, ఇది ప్రస్తుత ప్రతివాది నంబరు.1కి అనుకూలంగా ఉంది , ఇది MSMED చట్టం నిబంధనలు ప్రకారం ఉంది . జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన 24-09-2014 తేదీ ఆదేశానికి అనుసరించి సురక్షితమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి నిరాకరించిన నాయబ్ తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వు హైకోర్టు సింగిల్ జడ్జి ముందు రిట్ పిటిషనుకు నం.2569/2016కు సంబంధించిన విషయం . సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 14 కింద జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాలననుసరించి సురక్షితమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి నిరాకరిస్తూ, సర్ఫేసీ చట్టం తరువాత అమలు చేయబడిన ప్రత్యేక చట్టం అయిన ఎంఎస్ఎంఈడీ చట్టాన్ని త్రోసిపుచ్చే ప్రభావాన్ని కలిగి ఉంటుందని , అందువల్ల సర్ఫేసీ చట్టం కంటే ఎంఎస్ఎంఈడీ చట్టం ప్రబలంగా ఉంటుందని నాయబ్ తహసీల్దార్ గమనించారు.

1.3. సింగిల్ జడ్జి బ్యాంకు –తనఖా పెట్టుకున్నా రుణదాత దాఖలు చేసిన రిట్ పిటిషన్ను అనుమతించారు మరియు సర్ఫేసి చట్టం యొక్క నిబంధనలు ప్రబలంగా ఉంటాయని మరియు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 14 కింద జిల్లా జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వు ద్వారా లేక సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) కింద తీసుకున్న 4 చర్యలుపై, ప్రతివాది నంబరు.1 వ్యాధితుడైతే అతను డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్ ముందు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 17 కింద అప్పీల్/దరఖాస్తును చేసుకొనవచ్చును.

1.4. సర్ఫేసి చట్టం ప్రబలంగా ఉంటుందని పేర్కొంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు , ఉత్తర్వులపై వ్యాధితుడై అసంతృప్తితో ఎం .ఎస్.ఎం.ఇ.డి చట్టం నిబంధనలు ప్రకారం ఎవరికి అనుకూలంగా అవార్డు వచ్చిందో , ఎవరికి అనుకూలంగా రికవరీ సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయో , అటువంటి ప్రతివాది నంబరు.1 ప్రస్తుత రిట్ అప్పీలును ద్విసభ్య ధర్మాసనం ముందు ఈ రిట్ దాఖలు చేశారు . ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా , హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ అప్పీల్ను అనుమతించింది మరియు సింగిల్ జడ్జి జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వులను రద్దు చేసింది మరియు ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టం తరువాత కాలంలో అమలు చేయబడినందున , అదే చట్టం కంటే ప్రభావంతంగా ఉంటుందని గమనించి తీర్పు ఇచ్చింది.

1.5. ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం తరువాత కాలంలో శాసనం అమలైనదని పేర్కొంటూ అది సర్ఫేసీ చట్టం కన్నా ప్రభావంతంగా ఉండునని హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వుపై, బ్యాంక్–సురక్షిత రుణదాత ప్రస్తుత అప్పీల్కు ప్రాధాన్యత దాఖలు చేసారు.

2. అప్పీలుదారు బ్యాంకు –సురక్షిత రుణదాత తరపున హాజరైన న్యాయవాది శ్రీ అమర్దావె , సర్ఫేసి చట్టం మరియు ఎం .ఎస్.ఎం.ఇ.డి చట్టం యొక్క నిబంధనల మధ్య ఎటువంటి వ్యతిరేకత లేదని తీవ్రంగా వాదించారు. ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని అంటే సెక్షన్ 24 ప్రస్తుతానికి అమలులో ఉన్న ఇతర చట్టాలలో అసంబద్ధంగా ఏదైనా ఉన్నప్పటికీ , 15 నుండి 23 వరకు ఉన్న నిబంధనలు ప్రభావ వంతంగా ఉంటాయని నివేదించారు . ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్లు వివాదాన్ని పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని మాత్రమే అందిస్తాయని , చెల్లింపులకు కాలపరిమితి, ఆలస్యమైన చెల్లింపుల విషయంలో వడ్డీ వంటి కొన్ని ఇతర ఒప్పంద మరియు వ్యాపార నిబంధనలను పార్టీలపై అమలు చేస్తాయని నివేదించబడింది . ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు ఉన్న ఈ పథకాన్ని పరిశీలిస్తే , సురక్షిత రుణదాతల బకాయిలపై లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక చెల్లించవలసిన పన్నులు ఏదైనా కావచ్చు లేదా రుసుములు ఎంఎస్ఎంఇడి చట్టం కింద చెల్లింపులకు స్పష్టమైన 'ప్రాధాన్యత' లేదని స్పష్టంగా

చూపిస్తుందని నివేదించబడింది . ఈ మేరకు ఎటువంటి నిబంధన ఉద్దేశపూర్వకంగా అందించబడలేదని నివేదించబడింది. దీనికి పూర్తి విరుద్ధంగా , సర్ఫేసి చట్టం యొక్క పథకం యొక్క పరిశీలన, సెక్షన్ 26ఈ తో సహా , బకాయిల చెల్లింపు యొక్క ప్రత్యేకించి 'ప్రాధాన్యత' సమస్యపై శాసనసభ స్పష్టంగా మరియు సందిగ్థతలేని శాసన నిర్ణయాన్ని అందించిందనడంలో ఎటువంటి సందేహం లేదని వాదన చేయబడింది. కొన్నిఇతర చట్టాల విషయంలో, దాని కింద బకాయిలకు ఆస్తిపై అధీనము ఉండవచ్చని లేదా ఇతర బకాయిలపై 'ప్రాధాన్యత' ఉండవచ్చని స్పష్టమైన నిబంధన ఉందని నివేదించబడింది. 2002 మహారాష్ట్ర విలువ ఆధారిత పన్ను చట్టం , మరియు 1952, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ మరియు మిస్లేనియస్ ప్రొవిజన్స్ చట్టం , 1963, కేరళ జనరల్ సేల్స్ టాక్స్ యాక్ట్ , కార్మికుల పరిహార చట్టం , 1923 1994 కేంద్ర ఎక్సైజ్ చట్టం , 1944, 2016 ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ మరియు రికవరీ డెట్స్ లా మరియు మిస్లేనియస్ ప్రొవిజన్స్ (సవరణ) చట్టం, 2016 మొదలైన నిబంధనలు గురించి ప్రస్తావించబడింది . అటువంటి స్పష్టమైన నిబంధనలు లేని పక్షంలో, చెల్లింపుల 'ప్రాధాన్యత'కు సంబంధించి ఎం .ఎస్.ఎం.ఇ.డి చట్టం కింద అటువంటి నిర్దిష్ట పథకంతో పోలిస్తే సర్ఫేసి చట్టం యొక్క నిర్దిష్ట పథకాన్ని విస్మరించడానికి ఎటువంటి ఆధారం ఉండదని వాదించబడింది . అది సురక్షిత రుణదాతల లేదా ప్రభుత్వ బకాయిల బకాయిలకు మించి ఏదైనా 'ప్రాధాన్యత' స్పష్టంగా మరియు నిస్సందేహంగా అందించబడాలని మరియు దాని అంతరార్థాన్ని చదవలేమని వాదించబడింది. ఈ కోణం నుండి చూస్తే, వాస్తవానికి, ప్రాధాన్యత యొక్క నిర్ధిష్ట, రెండు పథకాల మధ్య ఎటువంటి వైరుధ్యం లేదని సమర్పించబడింది , ఎస్ .ఎం.ఇ.డి. చట్టం మరియు సర్ఫేసి చట్టముల సంబంధించినంత వరకని నివేదించబడింది.

2.1 సర్ఫేసీ చట్టము సెక్షన్ 26 E తరువాత 2016లో సవరణ ద్వారా చేర్చబడుతుందని , సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 26 E లోని నిబంధన ఏది ఉన్న ఎం.ఎస్.ఎం.ఈ.డీ చట్టం యొక్క నిబంధనలపై ఆధిపత్యం చెలాయిస్తుందని అదనంగా నివేదించబడింది . బ్యాంక్ ఆఫ్ ఇండియా వర్సెస్ కేతన్ ప్రేఖ్ మరియు ఇతరులు [(2008) 8 SCC 148 (పేరా 28)] తీర్పు పై ఈ కోర్టు నమ్మకం ఉంచబడినది.

2.2. పైన పేర్కొన్న వాదన చేస్తూ , ప్రస్తుత అప్పీల్ను అనుమతించాలని మరియు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వులను కొట్టివేసి రద్దు చేయాలని మరియు ఎమ్.ఎస్.ఎమ్.ఇ.డి చట్టం కింద వసూళ్ల కంటే సర్ఫేసి చట్టం కింద వసూళ్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని . పేర్కొంటూ సింగిల్ జడ్జి జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వులను పూర్వస్థితిలో ఉంచాలని అభ్యర్థించబడింది.

3. ప్రస్తుత అప్పీల్ను ప్రతివాది నెం.1 తరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ నిరంజన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు.

3.1. అనేక మంది పౌరులకు జీవనోపాధి వనరు మరియు జి .డి.పి.కి 27 శాతానికి దోహదపడే చిన్న మరియు మధ్య తరహా సంస్థల ప్రయోజనాలను ప్రోత్సహించడానికి మరియు రక్షించడానికి ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం రూపొందించబడిందని ప్రతివాది నెం .1 తరపున హాజరైన న్యాయవాది తీవ్రంగా వాదించారు. అందువల్ల, బకాయిలు మరియు చక్రవడ్డీలు రికవరీ కోసం దూకుడుగా ఉండే నిబంధనలును తీసుకువచ్చారని మరియు ఇతర చట్టాలలో లేని మరియు ప్రయోజనకరమైన చట్టం యొక్క స్వభావంలో ప్రయోజనకరంగా ఉన్న ఎం .ఎస్.ఎం.ఇ.డి చట్టంలో ఇవ్వబడ్డాయని నివేదించబడింది. అందువల్ల , అమలులో ఉన్న ఇతర చట్టాలను త్రోసిపుచ్చ గల ఫలితాన్ని అందించే ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24ను దృష్టిలో ఉంచుకుని , ఎం.ఎస్.ఎం.ఇ.డి. కింద వసూళ్లకు సంబంధించిన నిబంధనలు సమర్పించబడ్డాయి . సర్ఫేసి చట్టం కింద రికవరీల చట్టంపై ఆధిపత్యం చెలాయిస్తుంది.

3.2. కొన్ని సందర్భాల్లో కంపెనీ డైరెక్టర్ల నుండి వ్యక్తిగత హామీ తీసుకునే మేరకు సురక్షిత రుణదాతగా సర్ఫేసి చట్టం , ఐబిసి మొదలైన వాటితో సహా ఆర్థిక సంస్థలకు వసూలు చేయుటకి అనేక ఇతర మార్గాలు ఉన్నాయని వాదనచేయబడింది . అయితే , వ్యక్తిగత హామీలు మొదలైనవి తీసుకునే స్వేచ్ఛ ఎంఎస్ఎంఈకి అందుబాటులో లేదు మరియు వారు బకాయిల వసూలు చేయుట కోసం పూర్తిగా ఎం.ఎస్.ఎం.ఈడీ చట్టంపై ఆధారపడతారు మరియు అందువల్ల అవార్డు కారణంగా వసూలు చేయుటకి ఒకే ఒక పద్ధతి ఉంటుంది, ఇది ఫెసిలిటేషన్ కౌన్సిల్ నుండి డిక్రీ స్వభావం కలిగి ఉంటుంది. పైనపేర్కొన్న సందర్భంలో , ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24 కింద ఒక త్రోసిపుచ్చ గల నిబంధనను అందించినట్లుగా చెప్పబడింది.

3.3. ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24 ఇతర అమలులో ఉన్న చట్టాలపై త్రోసిపుచ్చే ప్రభావాన్ని అందిస్తుందని పేర్కొనబడింది. ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు గల సెక్షన్లలోని నిబంధనలు ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏ ఇతర శాసనములో అయినా దానికి విరుద్ధంగా ఏదైనా ఉన్నప్పటికీ. ప్రభావం చూపుతాయని సమర్పించబడింది . చాప్టర్ V–సెక్షన్లు 15 నుండి 23 కింద ఉన్న నిబంధనల యొక్క మొత్తం పథకం , ఇందులో ఆలస్యమైన చెల్లింపులు , బకాయి మొత్తాల వసూలు చేయుట మరియు ఫెసిలిటేషన్కౌన్సిల్ ఏర్పాటు మరియు దాని అవార్డు సర్ఫేసి చట్టంతో సహా అన్ని ఇతర చట్టాలపై ప్రధాన ప్రభావాన్ని చూపుతుందని సమర్పించబడింది . అందువల్ల,

ఫెసిలిటేషన్కౌన్సిల్నుండి వచ్చిన అవార్డు కూడా సెక్షన్ 24 కారణంగా త్రోసిపుచ్చ గల ప్రభావాన్ని కలిగి ఉంటుందని సమర్పించబడింది . ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టం కింద అందించబడిన ఆలస్యమైన చెల్లింపుల వసూలుకు ఒక ప్రత్యేక యంత్రాంగం కూడా ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టం యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యానికి అనుగుణంగా ఉన్నందున శాసనసభ ఉద్దేశం స్పష్టంగా ఉందని వాదన చేయబడింది.

3.4. ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం అనేది తదుపరి చట్టం అని, ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24ని అందించడం ద్వారా , శాసనసభ ఉద్దేశపూర్వకంగా మరియు తెలిసే ఆ సంబంధిత సమయంలో అమలులో ఉన్న అన్ని వసూలు చేయు విధానాలను చట్టంలో ఏది ఉన్నప్పటికీ అధిగమించింది . అస్పష్టమైన నిబంధన చట్టం యొక్క పేర్కొన్న వైఖరికి ఏదైనా విరుద్ధమైన వివరణ ఇవ్వాలంటే , అదే సెక్షన్ 24ని ఇక అవసరం లేనిదిగా చేస్తుందని , అన్ని విధాలుగా ఇది శాసనసభ ఉద్దేశం కాదని సమర్పించబడింది. ఎమ్.ఎస్.ఎమ్.ఇ.డి. చట్టంపై సర్ఫేసి చట్టానికి తిరస్కరించే ప్రభావాన్ని ఇస్తే , అది సురక్షిత రుణదాత ఉన్న అన్ని సందర్భాల్లో ఫెసిలిటేషన్కౌన్సిల్ అవార్డులను అమలు చేయలేనివిగా మారుస్తుందని సమర్పించబడింది . ఇది ఎం .ఎస్.ఎం.ఈ.ల ఉనికిని , వృద్ధిని తీవ్రంగా ప్రభావితము చేస్తుందని, అలాగే ఎం .ఎస్.ఎం.ఈ.డి. చట్టం యొక్క లక్ష్యానికి కూడా వ్యతిరేకమని సమర్పించబడింది.

3.5. ఈ న్యాయస్థానం నిర్ణయాలతో క్రమములో నిర్దేశించిన అధిశాసనము ప్రకారం , రెండు చట్టాలు పోటీపడే అసామాన్య నిబంధనను కలిగి ఉంటే మరియు విరుద్ధంగా ఏమీ లేకపోతే , తదుపరి శాసనం యొక్క తిరస్కరించగల నిబంధన మునుపటి చట్టాలపై ఆధిపత్యం చెలాయిస్తుందని సమర్పించబడింది. అందువల్ల రెండు ప్రత్యేక చట్టాల లక్ష్యాలను న్యాయస్థానం పరిశీలించాలనేది సిద్ధాంతము అని సమర్పించబడింది . శాసనసభ ఇంకా తరువాతి చట్టాన్ని ఆమోదించకపోతే , 12 శాసనసభ చట్టం ప్రబలంగా ఉండాలని కోరుకుంది . అందువల్ల , ఆ సమయంలో అమలులో ఉన్న అన్ని ఇతర చట్టాలను అధిగమించి, తరువాత కాలంలో అమలు చేయబడుతున్న సర్ఫేసి చట్టం యొక్క వసూలు కొరకు యంత్రాంగంపై ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలో అసామాన్య నిబంధన క్లాజ్ , అంటే సెక్షన్ 24 ప్రబలంగా ఉంటుందని సమర్పించబడింది.

3.6. ఎంఎస్ఎంఈడీ చట్టంలోని సెక్షన్ 21లోని సబ్ సెక్షన్ (3)తో పాటు చదువబడు సెక్షన్ 30 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుటలో మధ్యప్రదేశ్ రాష్ట్రం బకాయి మొత్తాలను వసూలు చేయడానికి అనుసరించాల్సిన విధానం కోసం 'ఎంపి మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ ఫెసిలిటేషన్

కౌన్సిల్ రూల్స్ , 2006' అని పిలువబడే నిబంధనలను రూపొందించిందని చెప్పబడింది . ఈ నిబంధనలు ప్రకారం, ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టము నిబంధనలు ప్రకారం జారీ చేసిన డిక్రీ, అవార్డు లేదా ఉత్తర్వులను సంబంధిత జిల్లా కలెక్టర్ అమలు చేయాలని , బకాయి మొత్తాన్ని భూమిసిస్తు బకాయిలుగా వసూలు చేయాలని సమర్పించబడింది. మధ్యప్రదేశ్ ల్యాండ్ రెవెన్యూ కోడ్, 1959లోని సెక్షన్ 137 ప్రకారం, అంశములోని ఆస్తి నుండి బకాయి వసూలుపై భూమిసిస్తునకు మొదటి ఆధీనము ఉంటుందని సమర్పించబడింది . ఒక డిక్రీ /డిక్రీ పొందిన వారి అవార్డు కంటే దీనికి ప్రాధాన్యత ఉంటుందని సర్ఫేసీ చట్టం పేర్కొనలేదని సమర్పించబడింది.

3.7. 2016లోని ఐ .బి.సి. 240ఎ ఐ .బి.సి.లోని సెక్షన్ , 29ఎలోని ఎంఎస్ఎంఇలోని కొన్ని నిబంధనలకు మినహాయింపు ఇస్తుందని సమర్పించబడింది . 2016 ఐబిసి , సర్ఫేసి చట్టాన్నిఅధిగమిస్తుందనేది స్థిరపడిన చట్టం అని, అందువల్ల, ఈ సందర్భంలో కూడా, ఎంఎస్ఎంఇడి చట్టానికి సర్ఫేసి చట్టం కంటే ప్రాధాన్యత ఉండవచ్చని సమర్పించబడింది.

3.8. ఎం.ఎస్.ఎం.ఈ.డి. చట్టం రాష్ట్ర సంక్షేమ విధానమునకు పొడిగింపు అని , చిన్న, మధ్య తరహా సంస్థల విస్తృత ప్రజా ప్రయోజనాలను , వాటి మనుగడ యొక్క ఆధారాన్ని సమతుల్యం చేయడానికి దీనిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సమర్పించబడింది . అందువల్ల , చిన్నమరియు మధ్య తరహా సంస్థల మనుగడ ప్రయోజనం యొక్క సమతుల్యతను సాధించడానికి , చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు అనుకూలంగా నిబంధనలను వ్యాఖ్యానించాలని ఎమ్ఎస్ఎమ్ఇడి చట్టం కింద వసూళ్లు సర్ఫేసి చట్టం కింద వసూళ్లలపై ఆధిపత్యం చెలాయిస్తాయని నిర్ధారించటానికి అభ్యర్థించబడినది.

3.9. పైన పేర్కొన్న నివేదనలను చేస్తూ, ప్రస్తుత అప్పీల్ను కొట్టివేయాలని అభ్యర్థిస్తున్నారు.

4. సంబంధిత పక్షాల తరఫున సుదీర్ఘంగా హాజరైన న్యాయవాదులను సుదీర్ఘంగావిన్నారు.

5. ఈ న్యాయస్థానం పరిశీలన కోసం అడిగిన చిన్న ప్రశ్న ఏమిటంటే, సర్ఫేసి చట్టం కంటే ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టం ప్రబలంగా ఉంటుందా? వసూలు కొరకు చర్యలు /ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం ప్రకారం వసూళ్లు చేయబడ్డ వసూళ్లు/సర్ఫేసి చట్టం క్రింద వసూలు చర్యలుపై ఆధిపత్యం చెలాయిస్తాయా? అనేది ప్రశ్న.

6. ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్లలోని నిబంధనలు ప్రబలమైన ప్రభావాన్ని కలిగి ఉంటాయని, ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏ ఇతర చట్టంలో అసంబద్ధంగా

ఉన్నప్పటికీ, ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24 దృష్ట్యా, ప్రతివాది నెం.1 తరపున ఇది కేసు. ఇది సర్ఫేసి చట్టం కన్నా ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం తర్వాతి శాసనం కావడం వలన ఎంఎస్ఎంఇడి చట్టం సర్ఫేసి చట్టం కంటే ప్రబలంగా ఉంటుంది.

7. పైన పేర్కొన్న సమర్పణల విలువను గుర్తిస్తూ, ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్లు వివాదాన్ని పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని మాత్రమే నిబంధనలు చేయుటతో పాటు చెల్లింపులకు కాలపరిమితి , ఆలస్యమైన చెల్లింపుల విషయంలో వడ్డీ వంటి కొన్నిఇతర వివాదములలో న్యాయ నిర్ణయము మరియు ఇతర ఒప్పంద సంబంధిత మరియు వ్యాపార నిబంధనలను పార్టీలపై అమలు చేస్తాయని గుర్తించుకోవాలి . మొత్తం ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలో, సురక్షిత రుణదాతల బకాయిలపై లేదా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్రప్రభుత్వం లేదా స్థానిక సంస్థలకు చెల్లించవలసిన ఏవైనా పన్నులు లేదా రుసుములు ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టం కింద చెల్లింపులకు 'ప్రాధాన్యత' ఇచ్చే నిర్దిష్ట స్పష్టమైన నిబంధన ఏదీ లేదు . దీనికి పూర్తి విరుద్ధంగా , 2016లో సవరణ ద్వారా చేర్చబడిన సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 26ఇ, ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏ ఇతర శాసనములో అయినా అసంబద్ధంగా ఉన్నప్పటికీ , సెక్యూరిటీ వడ్డీని నమోదు చేసిన తర్వాత , ఏదైనా సురక్షిత రుణదాతకు చెల్లించాల్సిన రుణాలు అన్నిఇతర రుణాల కంటే 'ప్రాధాన్యత' తో చెల్లించబడతాయని మరియు అన్ని రెవెన్యూ పన్నులు మరియు రుసులుములు మరియు కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థలకు ఇతర పన్నుల కంటే 'ప్రాధాన్యత' తో చెల్లించబడతాయని ఇది ఏర్పాటు చేస్తుంది. అయితే, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 26 E ప్రకారం రుణ చెల్లింపులో సురక్షిత రుణదాతలకు ప్రాధాన్యత ఐబిసి నిబంధనలుకు లోబడి ఉంటుంది . అందువల్ల, సురక్షిత రుణదాత కారణంగా ఫెసిలిటేషన్ కౌన్సిల్ జారీ చేసిన డిక్రీ లేదా ఉత్తర్వు ప్రకారం , ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టం కన్నా తర్వాత శాసనం కనుక, సంబంధించి అటువంటి బకాయిలకు, సురక్షిత రుణదాతకు బాకీ ఉన్న రుణములుకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 26ఇ దృష్ట్యా ప్రాధాన్యత ఉంటుంది , ఇది తరువాత ఎం .ఎస్.ఎం.ఇ.డి చట్టం కంటే నిర్దిష్ట సమయంలో అమలు చేయబడుతుంది . ఈ దశలో , 2016లో చేర్చబడిన సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 26ఈ కూడా అస్థిరమైన నిబంధనను కలిగి ఉందని గమనించాలి . ప్రతివాది నెం.1 తరపున సమర్పించిన సమర్పణ ప్రకారం , రెండు చట్టాలు పోటీపడే అస్థిరమైన నిబంధనను కలిగి ఉన్నాయి మరియు విరుద్ధంగా ఏమీ లేవు , అప్పుడు తదుపరి శాసనం యొక్క అస్థిరమైన నిబంధన మునుపటి చట్టాలపై ఆధిపత్యం చెలాయిస్తుంది . చట్టం శాసనము స్థిరమైన స్థానం ప్రకారం , శాసనసభ తరువాతి చట్టాన్ని అస్థిరమైన నిబంధనతో ప్రధానం చేస్తే , దీని అర్థం తదుపరి / తరువాతి చట్టం ప్రబలంగా ఉండాలని శాసనసభ కోరుకుంది . అందువల్ల , ఎమ్ఎస్ఎమ్ఇడి చట్టం యొక్క

వసూలు యంత్రాంగం కంటే సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 26 ఇ కింద ఇవ్వబడిన /అందించబడిన 'ప్రాధాన్యత' ప్రబలంగా ఉంటుంది. పైన పేర్కొన్న విధంగా ఉండాలి. ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని నిబంధనల ప్రకారం, ముఖ్యంగా 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్ల ప్రకారం, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 26 ఇ వంటి ఎం .ఎస్.ఎం.ఇ.డి. చట్టం కింద బకాయిలకు సంబంధించి ఎటువంటి 'ప్రాధాన్యత' ఇవ్వబడదు అనే వాస్తవంతో పాటు పరిగణించబడుతుంది.

8. పైన గమనించినట్లుగా , ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్లు సరఫరాదారు మరియు కొనుగోలుదారు –సూక్ష్మ లేదా చిన్న సంస్థల మధ్య వివాదాల పై న్యాయ నిర్ణయమునకు, న్యాయ నిర్ణయము చేసి వివాదాలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని అందిస్తున్నాయి. చెప్పింది మళ్లీ మళ్లీ చెప్పుతున్నట్లు అనుకోకపోతే , సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 26 ఈ మాదిరిగా సురక్షిత రుణదాత రుణబకాయిలపై ఎంఎస్ఎంఈడీ చట్టం ఎటువంటి ప్రాధాన్యతను అందించదని గమనించబడింది. గరిష్టంగా, ఫెసిలిటేషన్ కౌన్సిల్ జారీ చేసిన డిక్రీ /ఉత్తర్వు/అవార్డు ఆ విధంగా అమలు పరచు చేయబడుతుంది. మరియు ఫెసిలిటేషన్ కౌన్సిల్ ఎవరికి అనుకూలంగా అవార్డు లేదా డిక్రీని జారీ చేసిందో ఆ సూక్ష్మ లేదా చిన్న సంస్థ ఇతర రుణాలు /రుణదాతల మాదిరిగానే అమలు చేయడానికి అర్హులు . అందువల్ల , ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టంలోని సెక్షన్ 24తోపాటు చదువబడు 15 నుండి 23 వరకు ఉన్న సెక్షన్ల నిబంధనలను మరియు సర్ఫేసి చట్టం యొక్క నిబంధనలను పరిగణనలోకి తీసుకుంటే , సర్ఫేసీ చట్టం మరియు ఎంఎస్ఎంఈడీ చట్టం . రెండు చట్టాల మధ్య వైరుధ్యం లేదు . 'ప్రాధాన్యత' అనే నిర్దిష్ట అంశానికి సంబంధించినంత వరకు రెండు పథకాల మధ్య ఎం.ఎస్.ఎం.ఇ.డి చట్టం మరియు సర్ఫేసి చట్టం ఎటువంటి వైరుధ్యం లేదు.

9. ఈ దశలో, సర్ఫేసి చట్టాని అమలు యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలి . ఆర్థిక ఆస్తుల సురక్షితం మరియు పునర్నిర్మాణాన్ని నియంత్రించడానికి మరియు తనాఖా వడ్డీని అమలు చేయడానికి మరియు ఆస్తి హక్కులపై ఏర్పడిన తనఖా వడ్డీ యొక్క కేంద్ర రుణాలను నిబంధనలు చేయు మరియు దానికి సంబంధించిన లేదా యాదృచ్ఛిక విషయాల కోసం సర్ఫేసి చట్టం శాసనంగా చేయబడింది . అందువల్ల , ఆర్థిక ఆస్తులు మరియు తనఖా వడ్డీ కోసం నిర్దిష్ట యంత్రాంగం/నిబంధనను అందించే సర్ఫేసి చట్టంగా శాసనంగా చేయబడింది . ఇది తనఖా వడ్డీని అమలు చేయడానికి ఒక ప్రత్యేక చట్టం , ఇది సురక్షిత రుణదాత –ఆర్థిక సంస్థకు అనుకూలంగా రూపొందించబడింది. అందువల్ల , ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం కింద బకాయిల ప్రాధాన్యత కోసం ఎటువంటి నిర్దిష్ట నిబంధన లేనపుడు , ఎం.ఎస్.ఎం.ఇ.డి. చట్టం కింద బకాయిల కోసం ప్రతివాది

నెం. 1 తరపున నివేదన సర్ఫేసి చట్టం కంటే ప్రబలంగా ఉంటే, ఆ సందర్భంలో, ప్రత్యేక చట్టం/సర్ఫేసి చట్టం యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యం మాత్రమే కాకుండా , తరువాత చొప్పించడం ద్వారా కూడా చట్టం అమలు చేయలేని పరిస్థితి వస్తుంది. సర్ఫేసి చట్టంలోని దానిని నిర్వీర్యం చేసుంది. సెక్షన్ 26ఇ చొప్పించటం ద్వారా తర్వాతి శాసనం చేయమంటే ప్రతివాది నెం.1 తరపున వాదన ఆమోదించబడితే, ఆ సందర్భంలో , సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 26ఇ నిరర్థకంగా మారుతుంది మరియు ఆచరణీయ ప్రయోజనం ఉండదు మారుతుంది. ఏదైనా ఇతర విరుద్ధమైన దృక్పథం సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 26ఇ యొక్క నిబంధనను మరియు సర్ఫేసి చట్టం యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యాన్ని కూడా ఓటమీ పాలు చేస్తుంది.

10. లేకపోతే కూడా సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన 24.09.2014నాటి ఉత్తర్వు ప్రకారం తనఖాలోని ఋణ గ్రహీత ఆస్తులు / ఆస్తులను స్వాధీనం చేసుకోకపోవడంలో నాయబ్ తహసీల్దార్ అస్సలు సమర్థనియుడు కాదు . ఫెసిలిటేషన్ కౌన్సిల్ జారీ చేసిన ఆదేశాల వసూలు కోసం ప్రతివాది నంబర్ 1 జారీ చేసిన వసూలు ధృవ పత్రాలు పెండింగ్లో ఉన్నాయని పేర్కొంటూ సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద జారీ చేసిన ఉత్తర్వు ఉన్నప్పటికీ సురక్షిత సంపదను/ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి నిరాకరించిన నాయబ్ తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వు పూర్తిగా న్యాయ అధికారపరిధి లేకుండా ఉంది . సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద అధికారాన్ని వినియోగిస్తున్నప్పుడు, జిల్లా మేజిస్ట్రేట్కు కూడా అధికార పరిధి లేదు మరియు/లేదా జిల్లా మేజిస్ట్రేట్ మరియు /లేదా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్కు రక్షిత రుణదాత మరియు రుణగ్రస్తుడు మధ్య కూడా వివాదాన్ని పరిష్కరించే న్యాయ అధికారపరిధి లేదు . సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం, జిల్లా మేజిస్ట్రేట్ లేదా చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సురక్షితమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో సురక్షితమైన రుణదాతకు సహాయం చేయవలసి ఉంటుంది. సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం, సురక్షిత రుణదాత మరియు రుణగ్రహీత మధ్య కూడా వివాదాన్ని పరిష్కరించడానికి మరియు/లేదా నిర్ణయించడానికి జిల్లా మేజిస్ట్రేట్ గానీ లేదా మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్కు ఎటువంటి అధికారముండదు. సెక్షన్ 14 కింద జారీ చేసిన సెక్షన్ 13(4)/ఉత్తర్వు కింద తీసుకున్న చర్యల వల్ల ఎవరైనా వ్యక్తి బాధపడితే, అప్పుడువ్యధిత వ్యక్తి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 17 కింద అప్పీల్ /దరఖాస్తు ద్వారా డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ను సంప్రదించాలి. అందువల్ల, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా స్వాధీనం చేసుకోవడానికి నిరాకరించిన నాయబ్ తహసీల్దార్ జారీ చేసిన ఉత్తర్వు పూర్తిగా న్యాయ అధికారపరిధిలో లేనిది , అందువల్ల అది కూడా రద్దు చేయబడటానికి అర్హమైనది.

11. పైన పేర్కొన్న మరియు మరిన్ని కారణాల దృష్ట్యా, హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆమోదించిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు నిలువజాలవు మరియు రద్దు చేయబడటానికి మరియు కొట్టివేయడానికి అర్హమైనది పర్యవసానంగా, ప్రస్తుత అప్పీల్ అనుమతించ బడుతుంది. రిట్ అప్పీల్ నెం. 268/2017లో ఇండోర్లోని మధ్యప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన 11.08.2017 నాటి ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు రద్దు చేయబడినవి మరియు ఏక సభ్య న్యాయమూర్తి జారీ చేసిన తీర్పు మరియు ఉత్తర్వు దీని ద్వారా పునరుద్ధరించబడింది. సురక్షిత ఆస్తులకు సంబంధించి సర్ఫేసి చట్టం కింద వసూళ్లు, ఫెసిలిటేషన్ కౌన్సిల్ జారీ చేసిన అవార్డు/డిక్రీ కింద మొత్తాన్ని తిరిగి పొందడానికి ఎంఎస్ఎంఇడి చట్టం కింద వసూళ్లపై ఆధిపత్యం చెలాయిస్తాయని గమనించబడింది. సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 14 కింద జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వుల వల్ల ప్రతివాది నంబర్ 1 వ్యధితుడైతే, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 17 కింద న్యాయ చర్యలు ప్రారంభించడానికి అతనికి స్వేచ్ఛ ఉంటుందని, ఇది చట్టానికి అనుగుణంగా మరియు దాని యోగ్యతలు మరియు సెక్షన్ 17లోని నిబంధనలకు మరియు సర్ఫేసి చట్టం యొక్క శాసన నిబంధనలకు లోబడి పరిగణించబడుతుందని, సింగిల్ జడ్జి సరిగానే గమనించారు.

12. ప్రస్తుత అప్పీల్ తదనుగుణంగా అనుమతించబడుతుంది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి, ఎం.ఆర్.షా

న్యాయమూర్తి, కృష్ణ మురారి

న్యూఢిల్లీ; జనవరి 5,2023.